
www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 7 జులై 2024
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



సమస్యల పరిష్కారానికి ఆర్‌టిసి ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి-అమలాపురం

ఆర్‌టిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కోనసీమ జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం వద్ద యునైటెడ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. పూర్వ తూర్పుగోదావరి జిల్లాలోని తొమ్మిది డిపోల నుండి ఆర్‌టిసి ఉద్యోగులు ధర్నాలో పాల్గొన్నారు.అనంతరం జిల్లా ప్రజా రవాణా అధికారికి వినతిపత్రం అందజేశారు. ధర్నానుద్దేశించి ప్రధాన కార్యదర్శి కె. ఎస్. పి.రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి వి.గణపతి, రాష్ట్ర కార్యదర్శి బిఆర్‌కె కుమారి, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎఎస్ నారాయణ మాట్లాడారు.



అమలాపురం డిపో వద్ద ఉద్యోగుల ధర్నా

'ద్వారంపూడి' చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

- బియ్యం అక్రమ రవాణాపై ప్రభుత్వం సీరియస్
- ఇప్పటికే వేల టన్నుల పిడిఎస్ బియ్యం సీజ్
- మాజీ ఎంఎల్ఎ చంద్రశేఖర్‌రెడ్డిపై కేసు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కాకినాడ సిటీ వైసిపి మాజీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి చుట్టూ ఉచ్చు బిగిస్తోంది. అధికారంలోకొచ్చిన కొద్ది రోజుల్లోనే చంద్రశేఖర్‌రెడ్డి వ్యాపార, వ్యవహారాలపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. అధికారంలో ఉన్నప్పుడు ద్వారంపూడి పలు సందర్భాల్లో పవన్‌కళ్యాణ్‌పై తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేసేవారు. ఈ తరుణంలోనే కొత్త ప్రభుత్వం ద్వారంపూడిని టార్గెట్ చేసినట్లు కనిపిస్తోంది. రెండు రోజుల జిల్లా పర్యటనలో రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ బియ్యం అక్రమ రవాణాపైనే దృష్టి పెట్టారు. అధికారులతో సుదీర్ఘంగా సమీక్షలు జరిపారు. స్వయంగా తనిఖీల నిర్వహించిన ఆయన వివిధ గొడౌన్లలో అనధికారకంగా నిల్వ ఉంచిన 13 వేలకు మెట్రిక్ టన్నులకు పైగా పిడిఎస్ బియ్యాన్ని సీజ్ చేయించారు. కాకినాడ పోర్ట్ కేంద్రంగా సాగిన రీసైక్లింగ్ బియ్యం ఎగుమతులపై సిఐడితో విచారణ జరిపిస్తామని ప్రకటించారు.

ఈ నెల 2న కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని రాజ్యలక్ష్మీనగర్‌లో వైసిపి నేత బళ్ల సూరిబాబుకు చెందిన అక్రమ కట్టడాన్ని అధికారులు కూల్చివేశారు. దీంతో చంద్రశేఖర్‌రెడ్డి తన అనుచరులతో వెళ్లి అధికారులను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ద్వారంపూడిని పోలీసులు అడ్డుకున్నారు. అధికారులు, సిబ్బంది విధులకు ఆటంకం కలిగించారనే కారణంతో ద్వారంపూడి, మరో 24 మంది వైసిపి నేతలపై నగరపాలక సంస్థ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే రౌడీ ద్వారంపూడి అంటూ టిడిపి సోషల్ మీడియాలో వీడియో వైరల్ అయ్యింది. కావాలనే ప్రభుత్వం తనపై కక్ష సాధింపులకు దిగుతుందని ద్వారంపూడి అంటున్నారు. ద్వారంపూడి సోదరుడు నిర్వహిస్తున్న వీరభద్ర ఎక్స్ పోర్ట్ రొయ్యల పరిశ్రమల్లో కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు రెండు రోజుల క్రితం తనిఖీలు నిర్వహించారు. ఈ నెల 2న కాకినాడ కలెక్టరేట్‌లో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులతో సమావేశం నిర్వహించారు. కాకినాడ రూరల్ గురజనాపల్లి, ప్రత్తిపాడు మండలం లంపకలోవలో ఉన్న వీరభద్ర ఆక్వా పరిశ్రమల నుంచి కాలుష్యంపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని ఆయన అన్నారు. 24 గంటల్లో తనిఖీలు చేపట్టి ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే అధికారరులు తనిఖీలు నిర్వహించారు. నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించి నోటీసులు ఇచ్చారు. ఇలా ద్వారంపూడి, కుటుంబ సభ్యుల వ్యాపార కార్యకలాపాలపై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుండడంపై రాజకీయ వర్గాల్లో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.


ఇటీవల కాకినాడలో కట్టడాల కూల్చివేత వద్ద ద్వారంపూడిని అడ్డుకుంటున్న పోలీసులు

కలెక్టర్‌ను కలిసిన సిపిఎం బృందం

ఉపాధి హామీ, ధాన్యం బకాయిల విడుదలకు వినతి

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇటీవల నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ రావిలాల మహేష్ కుమార్ ని సిపిఎం, ప్రజా సంఘాలు బృందం శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు .కలెక్టర్ ని కలిసిన వారిలో సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరావు, జిల్లా కమిటీ సభ్యులు జి. దుర్గాప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు తాడి శ్రీరామ్మూర్తి, నాయకులు పొలమూరి శ్రీనివాసరావు, కౌలు రైతు సంఘం సంఘం జిల్లా అధ్యక్షులు అప్పారి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రధాన మైన ప్రజా సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఉపాధి హామీ బకాయిలు సుమారు రూ.70 కోట్లు జిల్లాలో ఉన్నాయన్నారు. తక్షణం వాటిని విడుదల చేసి కూలీలను ఆదుకోవాలన్నారు. కౌలు రైతులందరికీ గత సీజన్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం బకాయిలు విడుదల చేయాలని తదితర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలియజేశారు.


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిపిఎం బృందం

ఉచిత ఇసుక విధానం అమలుకు చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ నెల 8వ తేదీ నుంచి ఉచిత ఇసుక విధానాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు అధికారులు చర్యలుచేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. శనివారం అమలాపురం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ఇసుక స్టాక్ పాయింట్లలో నిల్వలు, ఉచిత విధానం అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 8వ తేదీ సోమవారం నుంచి ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించిందన్నారు. జిల్లాలో ప్రస్తుతం రావులపాలెం, కొత్తపేట, ఆలమూరు, కపిలేశ్వ రపురం మండలాల్లో ఏడు ఇసుక నిల్వ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఆయా కేంద్రాల సంబంధించి ఎంత ఇసుక అందుబాటు లో ఉందో ఆదివారం లోపు అధికారులు తిరిగి అంచనా వేయాలన్నారు . కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి ఎస్.శ్రీధర్, జిల్లా జెసి నుపూర్ అజయ్, జిల్లా రెవెన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్‌పి ఖాదర్ బాషా, రామ చంద్రాపురం, కొత్తపేట ఆర్‌డిఒలు ఎస్.సుధా సాగర్, జివివి.సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు..

నూరు శాతం పింఛను పంపిణీకి చర్యలు

ఇటీవల పెంచిన సామాజిక భద్రత పింఛన్లను ప్రతి నెల మొదటి రోజే నూటికి నూరు శాతం పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజా పరిషత్ అభివద్ధి అధికారులను జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు శనివారం జిల్లాలోని ఎంపిడిఒలు, తహశీల్దార్లతో స్థానిక కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా జెసి ఎస్ నుపూర్ అజయ్, డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

'పల్లంకుర్రు'లో డయేరియా కలకలం

అప్రమత్తమైన అధికార యంత్రాంగం

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండల పరిధిలోని పల్లంకూరు పంచాయతీ పరిధిలోని తమ్మాయి చెరువు గ్రామంలో డయేరియా కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో గత సోమవారం ఒక శుభకార్యం జరిగింది ఈ సందర్భంగా వండిన మాంసాహారం తిన్న కొంతమందికి ఫుడ్ పాయిజన్ అయింది. వాంతులు, వీరేచనాలతో ఆరుగురు వ్యక్తులు ప్రయివేటు హాస్పిటల్లో వైద్యం కొరకు జాయిన్ అయ్యి చికిత్స పొందుతున్నట్లు శనివారం తమ దష్టికి రావడంతో వెంటనే అప్రమత్తమై గ్రామంలో ఇంటింటా సర్వే నిర్వహించామని పల్లంకూరు పిహెచ్‌సి వైద్యాధికారి స్వాతి తెలిపారు. హాస్పిటల్ లో జాయిన్ అయినా ఆరుగురు వ్యక్తుల్లో ఇప్పటికే ఐదుగురు బాధితులు కోలుకుని ఇంటికి రావడం జరిగిందని ఒక వ్యక్తి మాత్రమే ప్రస్తుతం ముమ్మిడివరం జనతా క్లినిక్ లో వైద్యం పొందుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి స్వాతి మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటింటా సర్వే చేసి ప్రతి కుటుంబానికి ఓఆర్ఎస్ ఎల్ ప్యాకెట్లను అందించామన్నారు. ప్రస్తుతం గ్రామంలో డయేరియా ఛాయలు ఏమీ లేవని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తాగునీరుని కూడా పరీక్షించామన్నారు. నీటి సమస్య ఏమీ లేదని తేలిందన్నారు. పంచాయతీ సిబ్బంది గ్రామమంతా క్లోరినేషన్ చేసి ముమ్మరంగా పారిశుద్ధ్య పనులను చేపట్టారు.


తమ్మాయిచెరువులో బ్లీచింగ్ చల్లుతున్న సిబ్బంది

సిహెచ్‌సి అభివృద్ధికి సహకారం

ప్రజాశక్తి-ఆలమూరు

సిహెచ్‌సి అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని పారిశ్రామికవేత్త, మురళీకృష్ణ సంస్థల అధినేత, టిడిపి నేత వంటిపల్లి పాపారావు అన్నారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపిరామ్ ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది పాపారావును మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి, ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. సమస్యలను ఎంఎల్‌ఎ సత్యానందరావు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పాపారావు తెలిపారు.

నేడు విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ ల విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని ఎంఎల్‌ఎ క్యాంప్ కార్యాలయం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. నియోజకవర్గ పరిధిలోని తాళ్లరేవు మండలం సుంకరపాలెం వద్ద ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు ఈ విజయోత్సవ ర్యాలీ ప్రారంభమవుతుందని, అక్కడ నుంచి బైపాస్ రోడ్డు మీదుగా ఐ.పోలవరం, ముమ్మిడివరం మండలాల నుండి అమలాపురం చేరుకుంటుందన్నారు. ఈ విజయోత్సవ ర్యాలీలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ ఎదుర్లంక నుంచి పాల్గొంటారు అన్నారు. నియోజకవర్గంలో ఉన్న ఉమ్మడి కుటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఈ ర్యాలీనీ విజయవంతం చేయాలని ఎంఎల్‌ఎ కార్యాలయం పిలుపునిచ్చింది.


ఆలయ సన్నిధిలో రామచంద్రపురం, కొత్తపేట ఆర్‌డిఒలు

బాలబాలాజీ స్వామిని దర్శించుకున్న ఆర్‌డిఒలు

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామిని కొత్తపేట ఆర్‌డిఒ జివివి. సత్యనారాయణ మరియు రామచంద్ర పురం ఆర్‌డిఒ ఎస్.సుధా సాగర్ శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయసహాయ కమిషనర్ గ్రంధి మాధవి, అర్చకులు స్వామి వారి చిత్రపటం ప్రసాదాలు అందజేశారు.

నిత్యాన్నదానానికి విరాళాలు

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామి శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు శనివారం పలువురు దాతలు విరాళాలు ఇచ్చారు. కాకినాడ వాసులు యింజరపు వీర బ్రహ్మం గారి జ్ఞాపకార్థం వారి సతీమణి, దిగుమర్తి శ్రీనివాస్ భాగ్యలక్ష్మి దంపతులు రూ. 10,116, కాకినాడ వాసులు దనకోట అనంత లక్ష్మి మరియు అప్పలబత్తుల హేమంటేశ్వరి అక్కాచెల్లెళ్లు వారి తల్లి పేరున యింజరపు భాగ్య లక్ష్మి రూ.10,116, అమలాపురం వాసులు రాజా ఆర్థో హాస్పటల్ డాక్టర్ జివిఎస్.నాగరాజా, డాక్టర్ సింధురి దంపతులు రూ.11,100 విరాళాలు గా ఇచ్చారని ఆలయ సహాయ కమిషనర్ గ్రంది మాధవి తెలిపారు. దాతలకు ఆలయ సహాయ కమిషనర్, ఆలయ అర్చకులు మరియు ఆలయ సిబ్బంది స్వామివారి చిత్రపటాలు, లడ్డు ప్రసాదాలు అందజేశారు.

కూల్చిన అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించిన మంత్రి సుభాష్

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం మండలం వెల్ల గ్రామంలో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన ప్రాంతాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం పరిశీలించారు విగ్రహం పై జరిగిన దాడిపై ఆయన స్పందించి ఈ ఘటనకు పాల్పడిన నిందితులను వెంటనే అదుపులోకి తీసుకుని కోర్టు ముందు హాజరు పరిచి శిక్ష విధించేలా చూడాలని పోలీస్ అధికారులను సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. విచారణ అనంతరం ఘటన జరిగిన ప్రాంతంలో అంబేద్కర్ నూతన విగ్రహ ఏర్పాటుకు కషి చేస్తానని మంత్రి దళిత నాయకులకు హామీ ఇచ్చారు.


ఘటనా స్థలాన్నిపరిశీలించిన మంత్రి

బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా శనివారం ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఆయన విగ్రహాలకు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అమలాపురం రూరల్: బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని బండారులంక గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత, ఏడుకొండలు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మాజీ సభ్యులు చింత శంకరమూర్తి, పుచ్చల వరదరాజు, సెక్రెటరీ సురపు రాజు,పిచ్చుక శ్యామ్ తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సర్పంచ్ పెనుమల సునీత అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో పలు సమస్యలను చర్చించారు. ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని సర్పంచ్ సునీత తెలిపారు. **ఉప్పలగుప్తం:** జగ్జీవన్ రామ్ వర్ధంతిని శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. బాలయోగి పార్కులో గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి జెడ్‌పిటిసి సభ్యుడు సంపద రావు ,సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. **ముమ్మిడివరం :** బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని ముమ్మిడివరంలో శనివారం నిర్వహించారు. స్థానిక పోలమ్మ చెరువు గట్టునున్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు వడ్డీ నాగేశ్వరరావు, నాయకులు పెనుమత్స జగ్గప్ప రాజు, పి.ఉదయభాస్కర వర్మ, పి.ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.


జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బండారులంక సర్పంచ్ తదితరులు


వివరాలు తెలుపుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఇఇ సురేష్ బాబు

నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ప్రజాశక్తి - ఆలమూరు

తాగునీటి సరఫరా కోసం నిర్మించే ట్యాంకుల నిర్మాణం కచ్చితంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని గుత్తేదారులకు ఆర్డబ్ల్యూఎస్ ఇఇ సురేష్ బాబు ఆదేశించారు. మండలంలోని చెముడులంక, మడికిలలో నిర్మాణంలో ఉన్న త్రాగునీటి సరఫరా ట్యాంకుల నిర్మాణ పనులను ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ విజయ్ కుమార్, ఎఇ పి.పద్మ వెంట రాగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెముడులంక శివారు గాంధీనగరంలో 40 కె.ఎల్. కెపాసిటీతో రూ 37.70లక్షలతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంకును, మడికిలో 90 కె.ఎల్. కెపాసిటీతో రూ.51.40 లక్షలతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంకును క్షేత్రస్థాయిలో పరిశీలించామన్నారు. శివుడి లంక వాటర్ ట్యాంకు నిర్మాణం పూర్తి కాగా ఇంకా బోర్వెల్, విద్యుత్ వంటి ఇతర సదుపాయాలు ఏర్పాటు జరగాలన్నారు. అలాగే మడికి ట్యాంకు నిర్మాణం ప్రోగ్రెస్ లో ఉందన్నారు. అలాగే మండలంలో వివిధ గ్రామాల్లో ఇంకా తాగునీటి సరఫరా కోసం ట్యాంకుల నిర్మాణ పనులు ప్రారంభించలేదని వాటి కట్టడాలు త్వరలో చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ నాగిరెడ్డి వెంకటరత్నం, టిడిపి నాయకులు కొత్తపల్లి రాంబాబు, లంకలపల్లి ఆంజనేయులు, సిరంగుల సతీష్ తదితరులు పాల్గొన్నారు..

బాలుని చికిత్సకు రూ.20 వేల సాయం

ప్రజాశ-కొత్తపేట

రావులపాలెం మండలం మూలగూడెం గ్రామానికి చెందిన నాలుగు నెలల బాలుడు ఇళ్ల అఖిల్‌కు జన సేవాదళ్ సభ్యులు అండగా నిలిచారు. లివర్ మార్పిడి కోసం బాలుడు తల్లిదండ్రులు దాతల సహాయాన్ని అర్ధిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న మండపేట నియోజకవర్గంలో చెందిన కపిలేశ్వరపురం, కోరుమిల్లికి గ్రామాలకు చెందిన జన సేవాదళ్ సభ్యులు శనివారం బాలుడి తల్లిదండ్రులకు రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు.


నగదును అందజేస్తున్న జనసైనికులు


ద్రాక్షారామ పశువైద్యశాల్లో రాబిస్ టీకాలు వేస్తున్న డాక్టర్ కృష్ణార్జున

ప్రపంచ జంతు వ్యాధుల దినోత్సవం

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రపంచ జంతు వ్యాధుల దినోత్సవం(జూనోసిస్) ద్రాక్షారామ పశు వైద్యశాల్లో డాక్టర్ మేడిశెట్టి కృష్ణార్జున ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెంపుడుకుక్కలకు సుమారు 50 కి ఉచితంగా రేబిస్ టీకాలు వేశారు. అనంతరం డాక్టర్ కృష్ణార్జున మాట్లాడుతూ పెంపుడు జంతువుల వల్ల రేబిస్ వ్యాధి సోకుతోందున్నారు.కుక్కలు, పందులు, పిల్లులు, కోతులు, పావురాలు వంటి పెంపుడు జంతువులు వాటి కాటు వల్ల రాబిస్ వ్యాధి సోకి పలు వురు మరణిస్తున్నారని వీటిపై పశు వైద్య శాఖ విద్యార్థులకు ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో రాబిస్ వ్యాధి మీద పెంపుడు జంతువులు పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల మీద వివరిస్తారని అన్నారు. పెంపుడు జంతువులకు ఉచితంగా పశువైద్యశాల్లో టీకాలు రాబిస్ వ్యాధి సోకకుండా వేశామని ఈ అవకాశాన్ని నియోజకవర్గంలో పెంపుడు జంతువులు యజమానులు ఉపయోగించుకోవాలనివిజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో పశు వైద్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం :** మండలంలోని అంగర జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో శనివారం ప్రపంచ జంతువ్యాధుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డిహెచ్ఒ డాక్టర్ కె. వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆలమూరు సహాయ సంచాలకులు డాక్టర్ ఎల్.అనిత, స్థానిక పశు వైద్యాధికారి వివి.రమణమూర్తి, పాఠశాల హెచ్‌ఎం ఎ.రాజు ,పశు వైద్య సిబ్బంది ,విద్యార్థులు, పాల్గొన్నారు.


అంగరలో రేబిస్, బ్లడ్‌ఫ్లూ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న డిహెచ్ఒ

కార్టూ'నిజం'



కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: సిఐటియు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం


కూటమి ప్రభుత్వంకార్మికుల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షు జి.దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు.గొల్లవిల్లిలో శనివారం సిఐటియు మండల కమిటీ సమావేశం నల్లా ధనలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. జూలై 10న కోర్కెల దినం సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద తలపెట్టిన ఆందోళన కార్య క్రమంలో ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్నభోజనం, ఆటో యూనియన్ కార్మికులు భవనిర్మాణ కార్మికులు, అసంఘటిత రంగాల కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పి.బేబీగంగారత్నం, ఎం.మరియమ్మ, జె.పద్మ, బాలమణి, కె.సుభాషిని, డి.వరలక్ష్మి, డి.శైలజ, పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దుర్గారావు

గుత్తెనదీవిలో తాగునీటి ట్యాంక్ ప్రారంభం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

గుత్తెనదీవి సర్పంచ్ లంకలపల్లి దుర్గా దేవి బుల్లియ్య ఆర్థిక సాయ ంతో తాగు నీటి కొరత తీర్చడానికి ఏర్పాటు చేసిన ట్రాక్టర్ ద్వారా తాగునీటి వాటర్ ట్యాంక్‌ను శనివారం ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో గంగాబత్తుల సన్యాసిరావు, చిక్కాల శ్రీనివాస్, ములపర్తి దుర్గ కుమారి, లంకలపల్లి స్వామి, పడాల లక్ష్మణరావు, ముమ్మిడివరపు అర్జున్, ఎలిపే జ్యోతి, ములపర్తి నాగేశ్వరరావు, సాధనాల శ్రీను పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌ఎ దాట్ల

గుండెపోటుతో మున్సిపల్ కార్యాలయం డిఇ మృతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయంలో డివిజనల్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న దుర్గాప్రసాద్(58) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. షిరిడి తీర్థయాత్రలకు వెళ్లిన ఆయన గుండెపోటుతో మృతి చెందినట్లు ఉద్యోగులు, బంధువులు తెలిపారు. ఆయన మృతికి మున్సిపల్ సిబ్బంది, కమిషనర్, పలువురు రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.


దుర్గాప్రసాద్(ఫైల్)

కంఠేశ్వరస్వామి ఆలయ ఆదాయం, ఖర్చుల గోప్యతపై రైతుల ఆగ్రహం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని శివల గ్రామంలో కంఠేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన ఆదాయం ఖర్చులు వివరాలను గత 15 సంవత్సరాలుగా గోప్యంగా ఉంచడంపై శనివారం గ్రామస్తులు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ మేనేజర్‌గా పనిచేసిన ఎంవివి.సత్యనారాయణ, నాలుగేళ్లుగా ఇఒగా పని చేస్తున్నారని అయితే ఎన్ని సమావేశాలు జరిగిన ఎప్పుడూ దేవస్థానం లెక్కలు చెప్పకపోవడంతో సభ్యులు మండిపడ్డారు. దేవస్థానానికి చెందిన 13 ఎకరాల పంట భూమిలో వచ్చే ఆదాయం ఖర్చులు ఎప్పటికప్పుడు వాయిదాలు వేస్తూ చెప్పటం లేదని సభలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవస్థానం వద్ద శనివారం 13 ఎకరాలు పంట భూమికి బహిరంగబలం వేసేందుకు దేవస్థానం అధికారులు సిద్ధపడగా వచ్చిన రైతులు గ్రామస్తులు 15 ఏళ్లుగా లెక్కలు చెప్పాలని పట్టుబట్టారు. దీంతో చేసేదిలేక ఈనెల 20న లెక్కలు ఖర్చులు చూపిస్తామని సత్యనారాయణ హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన బహిరంగ వేలం లో రూ.3.లక్షల ఆదాయం సమకూరింది. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు నిడదవోలు సుబ్రమణ్యం, బలుసు రాజబాబు, వాసంశెట్టి కష్ణ, గుర్రాల ప్రసాద్, సలావిశ్వేశ్వరరావు, నల్లూరు గ్రూపు దేవస్థానంలో సూపర్ వైజాగ్ కష్ణమాచార్యులు, పలు దేవస్థానాల గుమస్తాలు పాల్గొన్నారు.

'స్త్రీనిధి' అవకతవకలపై దర్యాప్తు జరిపించాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

నియోజకవర్గంలో స్త్రీ నిధి అవకతవకల పై విచారణ నిర్వహించాలని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ఆదేశించారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఎంపిపి అంబటి భవాని అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న బోసు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు ప్రతి గ్రామంలోనూ దాచుకున్న సొమ్ములు దుర్వినియోగం అయ్యాయని, ఒక్కో గ్రామంలోను రూ.10 లక్షలు అవకతవకలు జరిగాయన్నారు. అదేవిధంగా డ్వాక్రా గ్రూపుల్లో యానిమేటర్లు అధిక మొత్తంలో వసూలు చేస్తూ వారి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని వీరి పైన చర్యలు చేపట్టాలని పలువురు ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు సభలో ధ్వజమెత్తారు. వెలుగు ప్రాజెక్ట్ అధికారులు దీనిపై స్పందించి అన్ని గ్రామాల్లోనూ స్త్రీ నిధి దుర్వినియోగంపై వెంటనే చర్యలు చేపట్టాలన్నారు అయితే కార్యక్రమానికి ఎపిఎం హాజరు కాకపోవడంతో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణ, అంగన్‌వాడీ ఉద్యోగులు వ్యవహరిస్తున్న తీరు పైన సభ్యులు పలు ప్రశ్నలు లేవనెత్తారు.. అదేవిధంగా వైద్య శాఖ గ్రామాల్లో అందిస్తున్న సేవలు ప్రభుత్వాసుపత్రిలో ఎన్ని నార్మల్ డెలివరీలు చేస్తున్నారని సమావేశంలో ప్రశ్నించారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి సభ్యుడు మెర్నిడి వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ శ్రీరామచంద్రమూర్తి, మండల ప్రత్యేక అధికారి రాజు, తహశీల్దార్ ఎం.వెంకటేశ్వరరావు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యుటు, అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

సారా బట్టీపై దాడి ముగ్గురు వ్యక్తుల అరెస్టు

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని రాంపాలెం గ్రామ శివారులో సారా బట్టీలపై దాడులు నిర్వహించినట్లు ఎస్సై కె.సతీష్ కుమార్ తెలిపారు. శనివారం ఎస్సై సతీష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు గోపాలపురం పోలీస్ స్టేషన్కు రాబడిన సమాచారం ప్రకారం గోపాలపురం మండలం, రాంపాలెం గ్రామ శివారు ఫారెస్ట్ ఏరియా కొండ మీద సారా బట్టి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడులలో ఏ1 గా బొమ్మిన అయ్యప్ప బుచ్చియ్యపాలెం గ్రామం, ఏ2 గా పులిబోయిన శ్రీను బాబు, బుచ్చియ్యపాలెం గ్రామం,ఏ3 గా పంది స్వేష్క రాజబడిన సమాచారం మేరకు రామ అనుమ ఘటనలు నాటు సారాను తయారు చేస్తుండగా పట్టుకొని వారి వద్ద నుండి 15 వేల రూపాయలు విలువ గల 50 లీటర్ల నాటు సారా వాటి విలువ స్వాదిన పర్చుకొని.3 వేల లీటర్ల బెల్లపు ఊట 15 ప్లాస్టిక్ డ్రమ్స్, కట్టెల పొయ్యిలు -2, మట్టి కుండలు -10 లను ధ్వంసం చేసి ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి వారిని రిమాండ్ కొరకు కొవ్వూరు కోర్టుకను తరలించినట్లు తెలిపారు.

దొంగను పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

అర్ధరాత్రి మోటర్ సైకిల్ను అపహరిస్తున్న దొంగను పట్టుకుని గ్రామస్తులు పోలీసులకు అప్పగించారు. స్థానికుల వివరాలు ప్రకారం.. మండలంలోని లొల్ల గ్రామానికి చెందిన ఉండమడతల సూర్యనారాయణ ఇంట్లో శుక్రవారం అర్ధరాత్రి ఒక గుర్తు తెలియని వ్యక్తి బీరువాలో ఉన్న బంగారం, వెండిని దొంగిలించి బయట ఉన్న మోటార్ సైకిల్ పట్టుకెళ్తుండగా అలికిడి అయ్యింది. దీంతో చుట్టుపక్క వాళ్లు దొంగను పట్టుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు. శనివారం వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు కాలినడకన వచ్చే యాత్రికులు వలే దొంగలు శుక్రవారం రాత్రి రెక్కి నిర్వహించి ఇళ్లల్లో చొర బడి బంగారం డబ్బులు ఎత్తుకుపోతున్నారు. దీంతో రాత్రులు గ్రామస్తుల కాపలా కాయడంతో దొంగ చిక్కాడు.

బాలికను మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి - రాజోలు

పొన్నమండ గ్రామంలో బాలికను మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు రాజోలు ఎస్ఐ జి.పృథ్వీ శనివారం తెలిపారు. పొన్నమండకు చెందిన మందపాటి అయ్యప్ప స్వామి అనే ఆటో డ్రైవర్ అదే గ్రామానికి చెందిన బాలికను రెండేళ్లుగా ప్రేమిస్తున్నానంటూ మాయమాటలు చెప్పి లోబరచుకున్నాడు. మలికిపురంలో ఓ ప్రయివేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఆ బాలికను భయపెట్టి ఏడాది క్రితం ఎవరికి తెలియకుండా వివాహం చేసుకున్నాడు. ఈ విషయాన్ని రహస్యంగా ఉంచాడు. అయితే రెండు నెలల క్రితం బాలికకు తెలియకుండా పెద్దల సంక్షేమంలో మరో యువతిని పెళ్లి చేసుకున్నాడు. భార్య పుట్టింటికి వెళ్లిన సమయంలో బాలిక ఇంటికి వచ్చి ఎవరూ లేని సమయంలో ఆమెను బెదిరించి ఆమెపై అత్యాచారం చేశాడు. ఆమె కుటుంబ సభ్యులు రావడంతో సెల్ ఫోన్ వదిలి ఇంటిపై నుంచి దూకి పారిపోయాడు. అతని సెల్ఫోన్లో ఉన్న పెళ్లి ఫోటోలు చూసి మోసపోయానని భావించిన బాలిక ఆటో డ్రైవర్ అయ్యప్ప స్వామిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాలిక ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు నమోదుచేశారు.

పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఉండ్రాజవరం రైస్ మిల్లులో సుమారు 8 టన్నుల పిడిఎస్ బియ్యం సీజ్ చేసినట్లు పెరవలి, ఉండ్రాజవరం సిఎస్డిటి ఎస్ఎస్.సుధీర్ రెడ్డి తెలిపారు. అబ్దుల్ గఫార్ నడుపుతున్న శ్రీసబిహా ట్రేడర్స్ రైస్ మిల్లులో సుమారు రూ.3.7 లక్షల విలువ చేసే బియ్యం లభించినట్లు ఆయన తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని భద్రత నిమిత్తం పెరవలి దేవి సత్య రైస్ మిల్లులో భద్రపరుస్తున్నట్టు తెలిపారు.

ఇసుక లారీల పట్టివేత

ప్రజాశక్తి - సీతానగరం

కాటవరం ఇసుక ర్యాంపు నుంచి అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు లారీలను, ఒక జెసిబిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు లారీలను సీతానగరం పోలీస్ స్టేషన్కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

లైంగిక వేధింపులను నిరోధించే దిశగా చర్యలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

లైంగిక వేధింపులను నిరోధించే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. శనివారం కలెక్టరేట్లో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు, స్థానిక ఫిర్యాదుల కమిటీ నోడల్ అధికారులతో శిక్షణ తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవాంఛనీయ చర్యలు లేదా లైంగిక లతో కూడిన ప్రవర్తన, ప్రతికూలమైన లేదా భయపెట్టే పని వాతావరణాన్ని సృష్టించడాన్ని మహిళలపై లైంగిక వేదింపుల చట్టం - 2013 స్పష్టమైన నిర్వచనాన్ని అందిస్తుందన్నారు. పది మంది కంటే ఎక్కువ మంది ఉద్యోగులు పనిచేసే ప్రతి కార్యాలయంలో అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలని చట్టం ఆదేశించిందన్నారు. లైంగిక వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు, సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్ధారించడానికి ఈ కమిటీ బాధ్యత వహిస్తుందన్నారు. జిల్లా స్థాయి కమిటీలో కలెక్టర్ చైర్ పర్సన్ గా సివిల్ సప్లయి డిఎం టి.రాధిక, ఎక్స్ ఆఫీషియో మెంబర్గా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీ కె. విజయకుమారి, సభ్యులుగా గిరిజన సంక్షేమ అధికారి కెఎన్. జ్యోతి, డిఎల్డిఒ పి.వీణాదేవి, ఏకలవ్య చిల్డ్రన్ హోమ్ ప్రతినిధి పి.శేషారత్నంను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 78 మహిళలపై లైంగిక వేధింపుల నిరోధించే కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 2013 మహిళా హక్కుల పరిరక్షణలో భాగంగా పనిచేసే చోట మహిళలపై లైంగిక వేధింపులు నిర్వహించడానికి ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, నర్సింగ్ హోంలు, పరిశ్రమలు, క్రీడా సంస్థలు, హాస్పిటల్స్, సహకార సంస్థలు, విద్యాసంస్థలు, కార్పొరేషన్లు, స్వయం ఉపాధిలు, బ్యాంకులు, మరే ఇతర పనిచేసే చోటనైనా పదిమంది కన్నా తక్కువగా ఉన్నాసరే మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారందరి పట్ల ఈ చట్టం వర్తిస్తుందన్నారు.

జోరుగా వ్యవసాయ పనులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లావ్యాప్తంగా గడిచిన వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. దీంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గోదావరి నదికి వరద నీరు చేరడంతో పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా మెట్ట ప్రాంతానికి నీరందించేందుకు అధికార యంత్రాంగం అడుగులు వేయటంతో మెట్ట ప్రాంతంలోనూ ఆశాజనకమైన పరిస్థితులు నెలకొన్నాయి. అయితే రైతులు పెట్టుబడి సాయం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం ధాన్యం బకాయిలు పెండింగ్ ఉన్నాయి. ఆ నిధుల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రతి ఏటా సాగు ప్రారంభం నాటికి రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయటంతో రైతులకు కొంత ఊరట లభించింది. టిడిపి కూటమి ప్రభుత్వం ప్రతి ఏటా రూ.20,000 నగదు సాయం అందజేస్తామన్న విషయం విదితమే. అయితే ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ నిధులు విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ ఈ పథకంపై స్పష్టమైన ప్రకటన చేయలేదు. మరో వైపు లీజు రైతులకు క్రాప్ కార్డుల జారీ ఇప్పటికీ స్పష్టత ఇవ్వలేదు. జిల్లాలో ప్రతి ఏటా గోదావరి వరదల కారణంగా పంట నష్టం జరుగుతున్న విషయం విదితమే. ఈ పరిస్థితులలో ఈ క్రాప్, పంటనష్ట పరిహారంపైనా ప్రభుత్వం మీన మీషాలు లెక్కించడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెట్టుకోవటంతోపాటు రైతులకు అండగా నిలిచేందుకు చిత్తశుద్ధితో వ్యవహరించాల్సి ఉంది.

డేంజర్ బెల్స్

దయేరియా ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. గత నెలలో తునిలో దయేరియా కేసులు వెలుగులోకి వచ్చిన విషయం విదితమే. తాజాగా గోపాలపురం, సీతానగరంలలోనూ డేంజర్ బెల్ మోగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా దయేరియా విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం స్టాప్ దయేరియా కార్యక్రమం చేపట్టింది. కార్యక్రమంలో భాగంగా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు, కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోంది. ఇటువంటి పరిస్థితులను అధిగమించేందుకు వైద్య ఆరోగ్య శాఖతోపాటు నగరపాలికలు, పంచాయతీలు కలిసి రావాల్సి ఉంది. పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవటంతోపాటు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ వ్యక్తమవుతుంది.

ఆనందమానిపింఛన్'

పింఛన్ల పంపిణీలో అధికార యంత్రాంగం చూపించిన చొరవ లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తమైంది. ఎన్నికల హామీలలో భాగంగా పింఛన్ల పెంపును టిడిపి అధినేత ప్రకటించిన విషయం విదితమే. ఈ హామీలో భాగంగా ఈ నెల రూ.4,000 పింఛన్తోపాటు ఏప్రిల్ నుంచి రూ.1000 చొప్పున రూ.3000 కలిపి మొత్తం రూ.7,000 చొప్పున ప్రభుత్వం పింఛన్లను అందజేసింది. గత ప్రభుత్వం వాలంటీర్ల ద్వారా ఇంటింటికీ పింఛన్లు అందజేసింది. అయితే ఈ సారి



వాలంటీర్ల సహకారం లేకుండా ఉద్యోగులు, ఉన్నతాధికారులు సైతం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేసి నిర్దేశిత కాలంలోనే పంపిణీ లక్ష్యాన్ని చేరుకున్నారు. రానున్న రోజుల్లో ఇదే విధానం కొనసాగిస్తారా..? లేక వలంటీర్ల సహకారం తీసుకుంటారా..? తెలియాల్సి ఉంది. ఎన్నికల ముందు వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని ఇచ్చిన హామీ ఏ మేరకు అమలు అవుతుందో వేచి చూడాల్సి ఉంది. ఏదేమైనా పింఛన్ల పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించిందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం

విద్యార్థి సంఘాల పిలుపుతో స్కూళ్ళు, కాలేజీలు నిర్వహించిన బంద్ విజయవంతమైంది. నీట్ పరీక్ష పత్రాలు లీకేజీపై కేంద్ర ప్రభుత్వ తీరుపై దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు భగ్గుమన్న విషయం విదితమే. విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా జిల్లాలోని సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చాయి. విద్యార్థుల భవిష్యత్తు నిర్దేశించే కీలకమైన పరీక్షల నిర్వహణలోనూ కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న తీరుపై పలు విమర్శలు విన్పిస్తున్నాయి. ఇప్పటికైనా బాధ్యతాయుతంగా వ్యవహరించాలనే డిమాండ్ వ్యక్తమవుతుంది.

'కిమ్స్'లో 'రహదారి భద్రతపై అవగాహన

ప్రజాశక్తి - అమలాపురం

కిమ్స్ వైద్య కళాశాలలో శనివారం 'రోడ్ సేఫ్టీ'పై అవగాహనా సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ గౌరి శంకరరావు, అడిషనల్ ఎస్పి.ఖాదర్ బాషా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం వంటి జాగ్రత్తల అవసరాన్ని వివరించారు. రోడ్డుపై వాహనాలను నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను, నియమాలను తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కళాశాల డీన్ డాక్టర్ ఆనంద్, అడ్వకేట్ మూర్తి మాట్లాడారు. ఈ అవగాహన కార్యక్రమ నిర్వాహకులను కిమ్స్ ఛైర్మన్ కెవివి.సత్యనారాయణ రాజు, ఎండి రవికిరణ్వర్మ అభినందించారు.

వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు రాజు ఆకస్మిక మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు మందనక్క తనుకు రాజు(60) శనివారం కాకినాడ జిజిహెచ్లో ఆకస్మికంగా మరణించారు. ఉపాధి కూలీగా పనిచేసే తనుకు రాజు సుమారు నెల రోజుల క్రితం ఉపాధి పనికి వెళ్లి పని ప్రారంభానికి ముందు వేచి ఉన్న సమయంలో కుక్క కరిచింది. దీంతో స్థానిక సిహెచ్సిలో కుక్క కాటుకు చికిత్స తీసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే ఇటీవల మళ్ళీ అనారోగ్యానికి గురికావడంతో స్థానిక సిహెచ్సిలో పరీక్షించగా వైద్యులు రాబిస్ వ్యాధి సోకినట్లు భావించి శుక్రవారం కాకినాడ జిజిహెచ్ కు తరలించారు. చికిత్స అందించే క్రమంలో పరిస్థితి విషమించి శనివారం తనుకు రాజు మృతి చెందాడు. స్థానిక సిహెచ్సిలో కుక్క కాటుకు సంబంధించి పూర్తి కోర్సు వాడినప్పటికీ రాబీస్ వ్యాధి ఏవిధంగా సోకిందని కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తు న్నారు. అందరికీ సహాయకారిగా ఉండే తణుకు రాజు ఆకస్మిక మృతి పట్ల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టేకుమూడి ఈశ్వరరావు, కెఎస్.శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చేశారు.


రాజు(ఫైల్)

బిఎస్పి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి - అమలాపురం

బిఎస్పి తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్మ్ స్ట్రాంగ్ జరిగిన హత్యాకాండను నిరసిస్తూ నిరసన ప్రదర్శన జరిగింది. శనివారం స్థానిక గడియార స్తంభం సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి సీనియర్ నాయకులు బత్తుల లక్ష్మణరావు, జిల్లా ఇన్ఛార్జ కాశి భవాని, జిల్లా అధ్యక్షులు కుసుమ వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు వాకపల్లి భీమారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బూసి జాన్ మోసే, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోలా త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

రోజూ 10 నీటి నమూనాల పరిశీలన

ప్రజాశక్తి - కాకినాడ


వార్డు పర్యటనలో నీటిని పరీక్షిస్తున్న కమిషనర్

నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సరఫరా చేస్తున్న నీటి నుంచి ప్రతీ రోజు 10 నమూనాలను పరిశీలించాలని అధికారులను నగర పాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు ఆదేశించార. శనివారం ఆయన ఆనంద్ థియేటర్ సమీపంలోని ఫ్లై ఓవర్ ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడి ఆక్రమ ణలను తొలగించేం దుకు చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో మంచినీటి సరఫరా లోపాలపై ప్రజ లను అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరాలలో ఏమైనా లోపాలు ఉన్నాయా ? అని ఆరా తీశారు. ప్రతిరోజు రెండు పూటలా నీరు సక్రమంగానే వస్తోందని, అయితే కొన్ని సార్లు నీరు రంగు మారడం సహా కొన్ని సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసు కొచ్చారు. దీంతో ఆయన విక్టోరియా వాటర్ వర్క్సును సందర్శించి పరిస్థితిని సమీక్షిం చారు. ఈ పర్య టనలో ఎంహెచ్ఒ డాక్టర్ పథ్వీచరణ్, డిఇ బిహెచ్. సుబ్బారావు, శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, ఆయా సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

మా క్లయింట్లు శ్రీ కొవ్వూరి సూర్యభాస్కర రెడ్డి గారి తల్లి శ్రీమత కొవ్వూరు అచ్యుతాంబ గారి స్వార్జితం బాపతు ప్లాట్ నెంబర్ 4, ఎల్.పి.నెంబర్ 106/85 సంబంధించిన 397 చ॥గ॥లు తాలూకు దస్తావేజులు 6878/1987 ఒరిజినల్ దస్తావేజు 26-03-2022 తేదీన పలివెల సూర్యవెంకట గణేశ్వరరావు గారి పేరున 2027/2022 గా రిజిస్ట్రీ కాబడిన దస్తావేజుకు ఒరిజినల్ ఇవ్వనందున ఒరిజినల్ నుండి జిరాక్స్ తీయుటకు సర్పవరం జంక్షన్ ఏరియాలో 23-03-2022 నాడు దస్తావేజు పడిపోయినది. మరియు శ్రీమతి కొవ్వూరి సూర్యభాస్కర రెడ్డి గారి భార్య అయిన శ్రీమతి కొవ్వూరి ఇందిరా దేవి గారికి సంబంధించిన దస్తావేజు నెంబర్ 1185/1988 ఒరిజినల్ దస్తావేజు వాటితో మొత్తంగా 2 దస్తావేజులు పడిపోయినవి. ఎవరైనా ఎవరికైనను దొరికినయెడల ఈ క్రింది చిరునామాకు అందజేయవలసినదిగా కోరుచున్నాము. ఎవరైనను సదరు దస్తావేజులను దుర్వినియోగపర్చుటకు ప్రయత్నించినచో మాక్లయింట్స్ తీసుకొనబోవు సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులు అగుదురు.

D.Venkateswara Rao, Advocate
5-170/H, APSP, Rayudupalem Junction
Opp: APSP Qts, Kakinada,
Cell: 94415 63827

అన్నదాన పథకానికి విరాళం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ర్యాలీ గ్రామంలో జగన్మోహిని కేశవ స్వామి, గోపాల స్వామివార్ల ఆలయానికి వచ్చే యాత్రికులకు అన్నదానం నిర్వహించేందుకు గుంటూరు జిల్లా మంగళగిరి చెందిన జగన్నాధం, మాధవ కిరణ్ లు రూ.12,500 ఆలయ ఈవో కష్ణ చైతన్యకు అందజేశారు. వీరికి స్వామివారి దర్శనం చేయించి స్వామి వారి ఫొటో, చరిత్ర పుస్తకం, అందజేశారు.

మెరిట్ స్కాలర్షిప్లకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ పరీక్షల్లో ఎంపికైన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఆగస్టు 31 లోగా వెబ్ సైట్ నందు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని డిఇఒ ఎం.కమల కుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 2023లో జిల్లా వ్యాప్తంగా జరిగిన ఈ పరీక్షల్లో స్కాలర్షిప్కు ఎంపికైన విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. అలాగే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిఇఒ తెలిపారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల ఉపాధ్యాయులు, హెచ్ఎంలు ఈ నెల 15వ తేదీ లోపుగా ఆన్లైన్ విధానంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు.

విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల మంజూరు

ప్రజాశక్తి- కపిలేశ్వరపురం

మండలంలోని కోరుమిల్లి గ్రామానికి ఆర్డిఎస్ఎస్ స్కీం ద్వారా 6 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు మంజూరయ్యాయి.కొద్ది కాలంగా గ్రామంలో లో వోల్టేజ్, ఓవర్ లోడ్ సమస్యలు ఉండడంతో ఆర్డి ఎస్ఎస్ స్కీమ్ ద్వారా గ్రామానికి నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు మంజూరయ్యాయని, వీటిని త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు రామచంద్రపురం డిఇ వై.విజయ్ నంద్ తెలిపారు.

బెల్లంపూడిలో పూడికతీత పనులు

ప్రజాశక్తి - మామిడికుదురు

పి.గన్నవరం మండలం బెల్లంపూడి గ్రామంలో శనివారం శివాలయం కాలనీ, ఎస్సి కాలనీలో వర్షం నీరు, మురుగు నీరు నిలవ ఉండకుండా సర్పంచ్ బండి మహాలక్ష్మీ చర్యలు తీసుకున్నారు. డ్రయిన్లలోనూ, కచ్చా డ్రయిన్లలోనూ పూడిక తీత పనులను ప్రత్యేకంగా పారిశుధ్య కార్మికులతో ముమ్మరంగా నాలుగు రోజులు పాటు చేపట్టి, పూడికలు తీయించి, సిల్ట్ను ఎత్తించి, శుభ్రం చేయించి, బ్లీచింగ్ చల్లించారు. శివాలయం కాలనీ లో కచ్చా డ్రయిన్ ఏర్పాటు చేయడానికి అడ్డుగా ఉన్న ఆక్రమణలు తొలగించమని ఎంపిడిఒ త్రిశూల పాణి, ఇఒపిఆర్డి డి.ఉమామహేశ్వరరావుకి సర్పంచ్ మహలక్ష్మి విన్నవించడంతో పోలీస్ శాఖతో దగ్గర ఉండి అధికారులు ఆక్రమణలు తొలగించి డ్రయిన్ను తవ్వించారు. స్థానిక నాయకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సర్టిఫికెట్ పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రపురం మండలం, ఎ.అగ్రహారం, KITS ఇంజనీరింగ్ కాలేజి నుండి బస్ స్టాండ్కు వెళ్ళుతున్నపుడు ద్వారంపూడి వెంకటరెడ్డి SSC H.T. No. 0234310, Inter H.T. No. 1105325082, ది.వి. 01-7-2024వ తేదీన మార్గ మధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్కు అందజేయగలరు.

D.VENKATA REDDY
S/o. Ramakrishna Reddy
D.No. 10-42, R.K.Peta,
Drashmagari Street, Someswaram,
Rayavaram Mandal,
Dr. B.R.Ambedkar Konaseema District.
A.P., Pin: 533261, Cell: 9866029777

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT SRIKAKULAM
A. S. No. 20/2022

Between:-
1. Polubothu Saraswathi
2. Ganapathi Suneetha
3. Yenninti Sujatha
4. Bonu Suseela
5. Polubothu Padma
6. Polubothu Ramya
7. Polubothu Bangaru Raju
8. Ganapathi Rajeswari

...Appellant / Defendants

And: **Rambothu Jayalakshmi @ Yasoda**

...Respondent/Plaintiff

To,
Rambothu Jayalakshmi @ Yasoda, W/o. Rajarao, Hindu aged about 50 years, Cultivation and Household duties, R/o. Door No.2-3, Rompavalasa village, Pathapatnam mandal, Srikakulam district.

NOTICE

Please take this notice that the above matter is posted to **19-07-2024** for your appearance. You are hereby directed to appear before the Hon'ble court **on 19/07/2024 at 10-30 A.M** either in person or through an Advocate without fail and file your objections if any, otherwise the matter will be decided in your absence.

// BY COURT ORDER //
D.T. MANI CHANDAN
ADVOCATE FOR APPELLANTS
SRIKAKULAM DISTRICT, CELL:8919146438.

Before the Consumer Disputes Redressal Commission-II, Rajamahendravaram
C.C. No. 50/2024

Between:
దాసరి బులి గనిరాజు, S/o. రాజారావు, డో.నెం. 13-9-12/2, యరమాటి వారి వీధి, మండపేట, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. ...*Complainant*

AND

1. M/s. Raki Avenues Pvt. Ltd., Rep. by మేనేజింగ్ డైరక్టర్: రామయ్య వేణు, ప్లాట్ నెం. 28, బలరామకృష్ణరాజు నగర్, వెంకటకృష్ణా గార్డెన్, గెయిల్ ఆఫీస్ వెనుక, ఆనాల వెంకట అప్పారావు రోడ్, రాజమండ్రి.
2. రామయ్య వేణు, S/o. రామయ్య, మేనేజింగ్ డైరెక్టర్, M/s. Raki Avenues Pvt. Ltd., ప్లాట్ నెం. 28, బలరామకృష్ణరాజు నగర్, వెంకటకృష్ణా గార్డెన్, గెయిల్ ఆఫీస్ వెనుక, ఆనాల వెంకట అప్పారావు రోడ్, రాజమండ్రి.

...*Opposite Partiers*

పై నెంబర్ కేసులో 1 & 2 అపోజిట్ పార్టీస్ అయిన మీకు కమీషను ద్వారా నోటీసులు పంపిన మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకముగా తిప్పివేసినారు. కావున **ది. 09-7-2024వ తేదీ ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు ద్వారా గాని పై కమీషను ఎదుట హాజరు అయ్యి పై కేసులో మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేని యెడల సదరు కేసును మీ పరోక్షముగా శ్రీ కమీషను వారు తీర్మానించెదరు.

(శ్రీ కమీషను వారి ఉత్తర్వుల ప్రకారం)
బొమ్మన సత్యనారాయణ
కర్రి రామచంద్రారెడ్డి
రాజమండ్రి **డి.సత్తిరాజు,** అడ్వకేట్స్
ది.07-7-2024 రాజమహేంద్రవరం

Before the Consumer Disputes Redressal Commission-II, Rajamahendravaram
C.C. No. 51/2024

Between:
యడ్లపల్లి సత్యనారాయణ, S/o. వరహాలు, డో.నెం. 2-322, గాయత్రి నగర్, వెంకి ప్యాకెజెస్, దుప్పలపూడి, అనపర్తి, అనపర్తి, తూ॥గో॥జిల్లా. ...*Complainant*

AND

1. M/s. Raki Avenues Pvt. Ltd., Rep. by మేనేజింగ్ డైరక్టర్: రామయ్య వేణు, ప్లాట్ నెం. 28, బలరామకృష్ణరాజు నగర్, వెంకటకృష్ణా గార్డెన్, గెయిల్ ఆఫీస్ వెనుక, ఆనాల వెంకట అప్పారావు రోడ్, రాజమండ్రి.
2. రామయ్య వేణు, S/o. రామయ్య, మేనేజింగ్ డైరెక్టర్, M/s. Raki Avenues Pvt. Ltd., ప్లాట్ నెం. 28, బలరామకృష్ణరాజు నగర్, వెంకటకృష్ణా గార్డెన్, గెయిల్ ఆఫీస్ వెనుక, ఆనాల వెంకట అప్పారావు రోడ్, రాజమండ్రి.

...*Opposite Partiers*

పై నెంబర్ కేసులో 1 & 2 అపోజిట్ పార్టీస్ అయిన మీకు కమీషను ద్వారా నోటీసులు పంపిన మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకముగా తిప్పివేసినారు. కావున **ది. 09-7-2024వ తేదీ ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు ద్వారా గాని పై కమీషను ఎదుట హాజరు అయ్యి పై కేసులో మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేని యెడల సదరు కేసును మీ పరోక్షముగా శ్రీ కమీషను వారు తీర్మానించెదరు.

(శ్రీ కమీషను వారి ఉత్తర్వుల ప్రకారం)
బొమ్మన సత్యనారాయణ
కర్రి రామచంద్రారెడ్డి
రాజమండ్రి **డి.సత్తిరాజు,** అడ్వకేట్స్
ది.07-7-2024 రాజమహేంద్రవరం

Before the Consumer Disputes Redressal Commission-II, Rajamahendravaram
C.C. No. 49/2024

Between:
మానుకొండ చంద్రభాను, W/o. తంగుడు యువరాజ్, డో.నెం. 4-403/4, ఎఫ్.సి.ఐ. గొడాన్స్ ప్రక్కన, ధవళేశ్వరం తూ॥గో॥జిల్లా. ...*Complainant*

AND

1. M/s. Raki Avenues Pvt. Ltd., Rep. by మేనేజింగ్ డైరక్టర్: రామయ్య వేణు, ప్లాట్ నెం. 28, బలరామకృష్ణరాజు నగర్, వెంకటకృష్ణా గార్డెన్, గెయిల్ ఆఫీస్ వెనుక, ఆనాల వెంకట అప్పారావు రోడ్, రాజమండ్రి.
2. రామయ్య వేణు, S/o. రామయ్య, మేనేజింగ్ డైరెక్టర్, M/s. Raki Avenues Pvt. Ltd., ప్లాట్ నెం. 28, బలరామకృష్ణరాజు నగర్, వెంకటకృష్ణా గార్డెన్, గెయిల్ ఆఫీస్ వెనుక, ఆనాల వెంకట అప్పారావు రోడ్, రాజమండ్రి.

...*Opposite Partiers*

పై నెంబర్ కేసులో 1 & 2 అపోజిట్ పార్టీస్ అయిన మీకు కమీషను ద్వారా నోటీసులు పంపిన మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకముగా తిప్పివేసినారు. కావున **ది. 09-7-2024వ తేదీ ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు ద్వారా గాని పై కమీషను ఎదుట హాజరు అయ్యి పై కేసులో మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేని యెడల సదరు కేసును మీ పరోక్షముగా శ్రీ కమీషను వారు తీర్మానించెదరు.

(శ్రీ కమీషను వారి ఉత్తర్వుల ప్రకారం)
బొమ్మన సత్యనారాయణ
కర్రి రామచంద్రారెడ్డి
రాజమండ్రి **డి.సత్తిరాజు,** అడ్వకేట్స్
ది.07-7-2024 రాజమహేంద్రవరం

లెక్చరర్ పోస్టులకు ముగ్గురు ఎంపిక

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మార్కుల ఆధారంగా యానాం నుంచి ముగ్గురు లెక్చరర్ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసినట్లు విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణ్ప్రవీణ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఒబిసి కేటగిరి నుంచి ఫిజిక్స్ పోస్టుకు మట్టా లలిత, జనరల్ కేటగిరి నుంచి హిందీ సబ్జెక్టుకు హాజరాబాను మహ్మద్, ఒబిసి కేటగిరి నుంచి హిస్టరీ పోస్టుకు రాయుడు ప్రసన్నకుమారి ఎంపికయ్యారని తెలిపారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పి.ప్రియదర్శిని ఆదేశాలు జారీ చేశారన్నారు.

ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య యూనివర్సిటీలో 5 రోజులు జరిగిన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం శనివారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, ప్రో వైస్ ఛాన్సలర్-అకాడెమిక్స్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, డీన్ స్కూల్ అఫ్ ఇంజనీరింగ్ డాక్టర్. డోలా సంజయ్, ఎఐఎంఎల్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ ఎం.వెంకటేష్, పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన (శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
మహారాజశ్రీ రామచంద్రాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 266/2023 in A.S. No. 4/2017

Between:
Kaluturi Prema Leela Rao (Died) & Others
...*Appellants/ Petitioners*

AND

Ealy Chamundeswari & Others
...*Respondents*

1st Respondent: Ealy Chamundeswari, W/o. late Rajendra Prasad, Hindu, aged 52 years, House wife, D.No. 27-1-51, Vadapalli Ashram, Draksharama Road, Ramachandrapuram, Ramachandrapuram Mandal, RCPURAM SCJC.

2nd Respondent: Ealy Soumya, D/o. late Rajendra Prasad, Hindu, aged 28 years, House wife, D.No. 27-1-51, Vadapalli Ashram, Draksharama Road, Ramachandrapuram, Ramachandrapuram Mandal, RCPURAM SCJC.

పై నెంబర్ గ్రంధంలో పై పిటీషనరు పరిహారం నిమిత్తం పై కోర్టులో మీపై పిటిషన్ను దాఖలు చేయగా, సదరు కోర్టు వారు అనేక పర్యాయములు నోటీసులు కోర్టు నుండి పంపగా మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. అందుపై శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసులు అమలు జరుపుటకు ది.వి. 10-07-2024వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు గాని, మీ తరుపున ప్లీడరు గాని శ్రీ కోర్టు వారి ఎదుట **ది.వి. 10-07-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** హాజరు అయ్యి మీ తరుపున ఆక్షేపణలు ఏమైనా ఉంటే దాఖలు చేయగలరు. లేనియెడల మీ తరుపున శ్రీ కోర్టు వారు పరోక్షమున ఉత్తర్వులు చేయగలరు.

K.GOVINDA RAJULU
Advocate, Kunduru
రామచంద్రాపురం K.Gangavaram Mandal
తేది:01-07-2024 Cell: 98664 70830

పత్రికా ప్రకటన (శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
మహారాజశ్రీ రామచంద్రాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
A.S. No. 4/2017

Between:
Kaluturi Prema Leela Rao (Died) & Others
...*Appellants*

AND

Ealy Chamundeswari & Others
...*Respondents*

1st Respondent: Ealy Chamundeswari, W/o. late Rajendra Prasad, Hindu, aged 52 years, House wife, D.No. 27-1-51, Vadapalli Ashram, Draksharama Road, Ramachandrapuram, Ramachandrapuram Mandal, RCPURAM SCJC.

2nd Respondent: Ealy Soumya, D/o. late Rajendra Prasad, Hindu, aged 28 years, House wife, D.No. 27-1-51, Vadapalli Ashram, Draksharama Road, Ramachandrapuram, Ramachandrapuram Mandal, RCPURAM SCJC.

పై నెంబర్ గ్రంధంలో పై Appellants పరిహారం నిమిత్తం పై కోర్టులో మీపై అప్పీల్ను దాఖలు చేయగా, సదరు కోర్టు వారు అనేక పర్యాయములు అప్పీల్ సమన్లు కోర్టు నుండి పంపగా మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. అందుపై శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా మీకు అప్పీల్ సమన్లు అమలు జరుపుటకు ది.వి. 10-07-2024వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు గాని, మీ తరుపున ప్లీడరు గాని శ్రీ కోర్టు వారి ఎదుట **ది.వి. 10-07-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** హాజరు అయ్యి మీ తరుపున ఆక్షేపణలు ఏమైనా ఉంటే దాఖలు చేయగలరు. లేనియెడల మీ తరుపున శ్రీ కోర్టు వారు పరోక్షమున ఉత్తర్వులు చేయగలరు.

K.GOVINDA RAJULU
Advocate, Kunduru
రామచంద్రాపురం K.Gangavaram Mandal
తేది:01-07-2024 Cell: 98664 70830

In the Court of the Civil Judge (Senior Division) Ramachandrapuram
I.A. No. 837/2024 in O.S. No. 138/2015

Between:
Kaja Jagat Anand ...*Plaintiff*

AND

1. Gathada Appalaraju (died)
2. Gathada Kiran Kumari, W/o. late Appalaraju, aged 45 years, Hindu, Housewife, D.No. 6-3-25/1, Dantuvari Street, Suryaraopeta, Kakinada, KKDJCJC.
3. Gathada Abhishikth Abhinandan, S/o. late Appalaraju, aged 26 years, Hindu, LIC Employee, D.No. 6-3-25/1, Dantuvari Street, Suryaraopeta, Kakinada, KKDJCJC.
4. Gathada Sumanth Suhasan, S/o. late Appalaraju, aged 24 years, Hindu, Student, D.No. 6-3-25/1, Dantuvari Street, Suryaraopeta, Kakinada, KKDJCJC.
5. Gathada Surya Pavithran, S/o. late Appalaraju, aged 21 years, Hindu, Student, D.No. 6-3-25/1, Dantuvari Street, Suryaraopeta, Kakinada, KKDJCJC.
6. Gathada Riya Bharathi, D/o. late Appalaraju, aged 19 years, Hindu, Student, D.No. 6-3-25/1, Dantuvari Street, Suryaraopeta, Kakinada, KKDJCJC.

...*Respondents/ Defendants*

నోటీసు

పై నెంబరు దావా గ్రంధములో మీలో Respondent 2 to 6 అను వారలు ఎన్నిసార్లు కోర్టు నోటీసులు పంపినప్పటికీ ప్రతిస్పందించని కారణమున, పై పిటీషన్లోని పై కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి మీకు ఈ పత్రికా ముఖముగా ఈ నోటీసు తెలియపర్చుడమైనది. కావున మీరు **ది. 18-07-2024 ఉదయం 10.30 ని॥లకు** రామచంద్రాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో హాజరై మీ వాదనలను వినిపించుకోగలరు. లేనియెడల మీ పరోక్షములో కోర్టు వారు తగు ఉత్తరువులను జారీ చేసి కేసును ముందుకు నడిపించగలరని ఇందు మూలముగా మీకు తెలియపర్చుడమైనది.

కాకుళవరపు రామచంద్రరావు
పి.వి.ఎస్.జానకి
రామచంద్రాపురం న్యాయవాదులు
03-07-2024 సెల్: 9440338801

Before the Consumer Disputes Redressal Commission-II, Rajamahendravaram
C.C. No. 29/2024

Between:
నాదెళ్ళ వీరభద్రరావు, S/o. బ్రహ్మం, డో.నెం. 2-322, గాయత్రి నగర్, వెంకి ప్యాకెజెస్, దుప్పలపూడి, అనపర్తి, తూ॥గో॥జిల్లా. ...*Complainant*

AND

1. M/s. Raki Avenues Pvt. Ltd., Rep. by మేనేజింగ్ డైరక్టర్: రామయ్య వేణు, ప్లాట్ నెం. 28, బలరామకృష్ణరాజు నగర్, వెంకటకృష్ణా గార్డెన్, గెయిల్ ఆఫీస్ వెనుక, ఆనాల వెంకట అప్పారావు రోడ్, రాజమండ్రి.
2. రామయ్య వేణు, S/o. రామయ్య, మేనేజింగ్ డైరెక్టర్, M/s. Raki Avenues Pvt. Ltd., ప్లాట్ నెం. 28, బలరామకృష్ణరాజు నగర్, వెంకటకృష్ణా గార్డెన్, గెయిల్ ఆఫీస్ వెనుక, ఆనాల వెంకట అప్పారావు రోడ్, రాజమండ్రి.

...*Opposite Partiers*

పై నెంబర్ కేసులో 1 & 2 అపోజిట్ పార్టీస్ అయిన మీకు కమీషను ద్వారా నోటీసులు పంపిన మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకముగా తిప్పివేసినారు. కావున **ది. 09-7-2024వ తేదీ ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు ద్వారా గాని పై కమీషను ఎదుట హాజరు అయ్యి పై కేసులో మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేని యెడల సదరు కేసును మీ పరోక్షముగా శ్రీ కమీషను వారు తీర్మానించెదరు.

(శ్రీ కమీషను వారి ఉత్తర్వుల ప్రకారం)
బొమ్మన సత్యనారాయణ
కర్రి రామచంద్రారెడ్డి
రాజమండ్రి **డి.సత్తిరాజు,** అడ్వకేట్స్
ది.07-7-2024 రాజమహేంద్రవరం

Before the Consumer Disputes Redressal Commission-II, Rajamahendravaram
C.C. No. 45/2024

Between:
కడలి సువర్ణఫణి, W/o. సూర్యనారాయణ, ప్లాట్ నెం. ఎ5, పహాడె పుష్ప, విజయనగర్ గర్ఖేడా, ఓరంగాబాద్, మహారాష్ట్ర. ...*Complainant*

AND

1. M/s. Raki Avenues Pvt. Ltd., Rep. by మేనేజింగ్ డైరక్టర్: రామయ్య వేణు, ప్లాట్ నెం. 28, బలరామకృష్ణరాజు నగర్, వెంకటకృష్ణా గార్డెన్, గెయిల్ ఆఫీస్ వెనుక, ఆనాల వెంకట అప్పారావు రోడ్, రాజమండ్రి.
2. రామయ్య వేణు, S/o. రామయ్య, మేనేజింగ్ డైరెక్టర్, M/s. Raki Avenues Pvt. Ltd., ప్లాట్ నెం. 28, బలరామకృష్ణరాజు నగర్, వెంకటకృష్ణా గార్డెన్, గెయిల్ ఆఫీస్ వెనుక, ఆనాల వెంకట అప్పారావు రోడ్, రాజమండ్రి.

...*Opposite Partiers*

పై నెంబర్ కేసులో 1 & 2 అపోజిట్ పార్టీస్ అయిన మీకు కమీషను ద్వారా నోటీసులు పంపిన మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకముగా తిప్పివేసినారు. కావున **ది. 09-7-2024వ తేదీ ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు ద్వారా గాని పై కమీషను ఎదుట హాజరు అయ్యి పై కేసులో మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేని యెడల సదరు కేసును మీ పరోక్షముగా శ్రీ కమీషను వారు తీర్మానించెదరు.

(శ్రీ కమీషను వారి ఉత్తర్వుల ప్రకారం)
బొమ్మన సత్యనారాయణ
కర్రి రామచంద్రారెడ్డి
రాజమండ్రి **డి.సత్తిరాజు,** అడ్వకేట్స్
ది.07-7-2024 రాజమహేంద్రవరం

Before the Consumer Disputes Redressal Commission-II, Rajamahendravaram
C.C. No. 46/2024

Between:
మొహమ్మద్ హైదర్ సయ్యద్, S/o. సయ్యద్ మొహమ్మద్ రషీద్, డో.నెం. 03-03-005, జలదంకి, యానాం (పుదుచ్చేరి) ...*Complainant*

AND

1. M/s. Raki Avenues Pvt. Ltd., Rep. by మేనేజింగ్ డైరక్టర్: రామయ్య వేణు, ప్లాట్ నెం. 28, బలరామకృష్ణరాజు నగర్, వెంకటకృష్ణా గార్డెన్, గెయిల్ ఆఫీస్ వెనుక, ఆనాల వెంకట అప్పారావు రోడ్, రాజమండ్రి.
2. రామయ్య వేణు, S/o. రామయ్య, మేనేజింగ్ డైరెక్టర్, M/s. Raki Avenues Pvt. Ltd., ప్లాట్ నెం. 28, బలరామకృష్ణరాజు నగర్, వెంకటకృష్ణా గార్డెన్, గెయిల్ ఆఫీస్ వెనుక, ఆనాల వెంకట అప్పారావు రోడ్, రాజమండ్రి.

...*Opposite Partiers*

పై నెంబర్ కేసులో 1 & 2 అపోజిట్ పార్టీస్ అయిన మీకు కమీషను ద్వారా నోటీసులు పంపిన మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకముగా తిప్పివేసినారు. కావున **ది. 09-7-2024వ తేదీ ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు ద్వారా గాని పై కమీషను ఎదుట హాజరు అయ్యి పై కేసులో మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేని యెడల సదరు కేసును మీ పరోక్షముగా శ్రీ కమీషను వారు తీర్మానించెదరు.

(శ్రీ కమీషను వారి ఉత్తర్వుల ప్రకారం)
బొమ్మన సత్యనారాయణ
కర్రి రామచంద్రారెడ్డి
రాజమండ్రి **డి.సత్తిరాజు,** అడ్వకేట్స్
ది.07-7-2024 రాజమహేంద్రవరం

Before the Consumer Disputes Redressal Commission-II, Rajamahendravaram
C.C. No. 31/2024

Between:
నేదునూరి దుర్గాప్రసాద్, S/o. ఆదినారాయణ, డో.నెం. 12-175, అనపర్తి సావరం, అనపర్తి మండలం, తూ॥గో॥జిల్లా. ...*Complainant*

AND

1. M/s. Raki Avenues Pvt. Ltd., Rep. by మేనేజింగ్ డైరక్టర్: రామయ్య వేణు, ప్లాట్ నెం. 28, బలరామకృష్ణరాజు నగర్, వెంకటకృష్ణా గార్డెన్, గెయిల్ ఆఫీస్ వెనుక, ఆనాల వెంకట అప్పారావు రోడ్, రాజమండ్రి.
2. రామయ్య వేణు, S/o. రామయ్య, మేనేజింగ్ డైరెక్టర్, M/s. Raki Avenues Pvt. Ltd., ప్లాట్ నెం. 28, బలరామకృష్ణరాజు నగర్, వెంకటకృష్ణా గార్డెన్, గెయిల్ ఆఫీస్ వెనుక, ఆనాల వెంకట అప్పారావు రోడ్, రాజమండ్రి.

...*Opposite Partiers*

పై నెంబర్ కేసులో 1 & 2 అపోజిట్ పార్టీస్ అయిన మీకు కమీషను ద్వారా నోటీసులు పంపిన మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకముగా తిప్పివేసినారు. కావున **ది. 09-7-2024వ తేదీ ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు ద్వారా గాని పై కమీషను ఎదుట హాజరు అయ్యి పై కేసులో మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేని యెడల సదరు కేసును మీ పరోక్షముగా శ్రీ కమీషను వారు తీర్మానించెదరు.

(శ్రీ కమీషను వారి ఉత్తర్వుల ప్రకారం)
బొమ్మన సత్యనారాయణ
కర్రి రామచంద్రారెడ్డి
రాజమండ్రి **డి.సత్తిరాజు,** అడ్వకేట్స్
ది.07-7-2024 రాజమహేంద్రవరం